# మోసాలు ఎండగడుతున్నందుకే అక్కసు

### యూ ట్యూబ్ ఛానెళ్లపై రేవంత్ అసహనం అందుకే

### మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు



**మహబూబ్‌నగర్,సెప్టెంబర్10:** గ్రెస్ ప్రభుత్వం మోసాలను ఎండగడుతున్నందుకే యూట్యూబ్ చానెళ్లపై సీఎం రేవంత్ రెడ్డి అక్కసు వెళ్లగక్కుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి యూట్యూబ్ చానెళ్లను తక్కువ చేసి మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. జడ్చర్లలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. య్యూట్యూబ్ ఛానెళ్లను తక్కువ చేసి మాట్లాడటం విడ్డూరం.. వారిని నమ్ముకొని అధికారంలోకి వచ్చి ఇప్పుడు విమర్శలు చేస్తున్నవు. ఇప్పుడు మీ అక్రమాలను, మాట తప్పిన తీరును, మీ మోసాలను ఎండగడుతుంటే.. యూట్యూబ్ చానెళ్లను తక్కువ చేసి మాట్లాడం చాలా విడ్డూరంగా ఉంది. రేవంత్ రెడ్డి అవసరానికి తగ్గట్టు ప్రవర్తిస్తున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఓడ దాటెదాక ఓడ మల్లన్న ఓడ దాటినంక బోడి మల్లన్న అన్న చందంగా రేవంత్ తీరు ఉంది. ఈ యూట్యూబ్‌లను నమ్ముకునే గత ప్రభుత్వం మీద ఆరోపణలు చేశావు కదా..? గత ప్రభుత్వం మీద అబద్దాలు చెప్పించి అధికారంలోకి వచ్చావు కదా..? అవే యూట్యూబ్ చానెళ్లు నీ భండారాన్ని, నీ అక్రమాలను, నీ అవినీతిని, నీ డొల్ల తనాన్ని, నువ్వు మాట తప్పిన తీరును, ప్రజలకు చేసిన మోసాలను బయటపెడతుంటే ఇవాళ నీవు తట్టుకోలేకపోతున్నావు. తట్టుకోలేక నీ అక్కసును యూట్యూబ్ చానెళ్లను ఎండగడుతున్నావు. నీ గురించి ప్రజలకు అర్థమైపోయింది. బిడ్డా నిన్ను గద్దె దించడానికి ఈ రాష్ట్రంలోని యూట్యూబ్ ఛానళ్ళు ఒక్కటైతయి. నీ భండారాన్ని బయట పెడుతయి జాగ్రత్త అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు హెచ్చరించారు.






తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
బుధవారం 11-9-2024 పేజీలు : 8


## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాపోరాటాలు

### ఐలమ్మ 39వ వర్ధంతి సభలో కూనంనేని




**హైదరాబాద్,సెప్టెంబర్10:** వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాపోరాటాలు ఉధృతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపు నిచ్చారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని దొరలు, దేశ్‌ముఖ్‌లు, రజాకార్లను గడగడ లాడిరచిన ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాపోరాటాలను కొనసాగించాలన్నారు. బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో మఖ్దూంభవన్‌లో ఐలమ్మ 39వ వర్ధంతి సభలో పాల్గొని ప్రసంగించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తికోసం కుల, మతాలకు అతీతంగా ప్రజలు సాగించిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి హిందూ, ముస్లిం ఐక్యతను దెబ్బతీసేందుకు బీజేపీ ప్రయత్ని స్తున్నదని విమర్శించారు. నిజాం ప్రభువు హైదరాబాద్ సంస్థానంలో రజాకార్లు, దొరలు, జాగిరిదార్లు, పేదలు, బడుగుబలహీనవర్గాలపై దాడులు చేస్తూ క్రూరంగా ప్రవర్తించి ప్రజలను ఘోసపెట్టారని ఈ పరిస్థితులలో విసునూరి రామచంద్రారెడ్డి ఆగడాలను, దౌర్జన్యాలను ఎదురించిన వీరనారి కమ్యూనిస్టు ఐలమ్మ సాయుధ పోరాటాన్ని నడిపిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించి అధికారికంగా ఉత్సవాలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాటి తరం ఐలమ్మ త్యాగాలు, తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటి తరాలకు తెలియజేయడానికి పాఠ్యపుస్తకాలలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సకలజనుల సర్వే ఏమయ్యింది

### కెసిఆర్‌ను నిలదీసిన విహెచ్

**హైదరాబాద్,సెప్టెంబర్10:** కేసీఆర్ ప్రభుత్వం సకలజనుల సర్వే చేసింది..కానీ ఇప్పటివరకు ఆ రిపోర్ట్ ఎందుకు బయట పెట్టలేదని మాజీ ఎంపీ వి.హనుమంతరావు ప్రశ్నించారు. సకలజనుల రిపోర్ట్ ఎక్కడకి పోయిందని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లను నిలదీశారు. మంగళవారం గాంధీభవన్‌లో వి.హనుమంతరావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... బీసీ కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని వి.హనుమంతరావు కోరారు. మూడు నెలల లోపుల కులగణన రిపోర్ట్ ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన బిల్లుని తెలంగాణ అసెంబ్లీలో



పెట్టారని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్ర చేసి.. బీసీ కులగణన చేయాలని చెప్పారని వి.హనుమంతరావు అన్నారు. సకలజనుల రిపోర్ట్‌ని కేసీఆర్ తెలంగాణ ఛీఫ్ సెక్రటరీకి ఇవ్వాలని వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. సకలజనుల రిపోర్ట్ ఇస్తే బీసీ కులగణనకి ఊయోగ పడుతుందని అన్నారు. బీసీ కమిషన్ కూడా రాష్ట్రానికి వచ్చిందని తెలిపారు. 90శాతం ఉన్న ప్రజలకి అన్యాయం జరుగుతుందని రాహుల్ గాంధీ చెప్పారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రూ. 150 కోట్లు విడుదల చేస్తే రెండు నెలల్లోనే బీసీ కులగణన రిపోర్ట్ వస్తుందని వి.హనుమంతరావు స్పష్టం చేశారు. ఊష్ట్ర ప్రభుత్వం వెంటనే కులగణన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్, కేటీఆర్‌కి చిత్తశుద్ధి ఉంటే సకలజనుల రిపోర్ట్ బయట పెట్టాలని అడిగారు. బీసీ కులగణన పూర్తి అయ్యాక సర్పంచ్ ఎన్నికలు వస్తే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని వి.హనుమంతరావు పేర్కొన్నారు.

## భద్రాచలం వద్ద మళ్లీ పెరిగిన వరద

### మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

**భద్రాచలం,సెప్టెంబర్10:** భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం మళ్లీ పెరుగుతున్నది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎగువన నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. దీంతో సోమవారం నుంచి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతూ వస్తున్నది. మంగళవారం ఉదయం 45 అడుగులు దాటింది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీచేశారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద 9 లక్షల 46 వేల 412 క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదలవుతోంది. వరద మరింత పెరిగే అవకాశం ఉండడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీచేశారు. కాగా, భారీ వర్షాలతో ప్రాజెక్టులన్నీ నిండుకుండలుగా మారాయి. దీంతో అధికారులు గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో గోదావరి వరద అంతకంతకూ పెరుగుతున్నది.

# ఆర్బిఐ క్విజ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించిన సిఎఫ్ఎల్ కౌన్సలర్స్



**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 90 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అండర్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ కి క్విజ్ కండక్ట్ చేసి బహుమతులు ప్రకటించిన విషయం తెలిసింది, ఈ సందర్భంగా డిస్ట్రిక్ లీడ్ బ్యాంకు మేనేజర్ ఆదేశాలు మేరకు సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిట్రేసీ కౌన్సలర్స్ వి అంజిబాబు, డి చంటిలు అశ్వరావుపేట అగ్రికల్చర్ కాలేజీలో విద్యార్థులకు ఆర్బిఐ క్విజ్ పై అవగాహన కల్పించి స్టూడెంట్స్ ని రిజిస్ట్రేషన్ చేయించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్బిఐ 90వ వార్షికోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా డిగ్రీ స్థాయి విద్యార్థులకు ఆర్బిఐ 90 పేరుతో క్విజ్ పోటీలు నిర్వహిస్తుందని, విద్యార్థుల్లో రిజర్వు బ్యాంకు ఆర్థిక వ్యవస్థ గురించి అవగాహన పెంపొందించడంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు నాలుగు దశలో ఉంటాయని మొదటగా ఆన్లైన్ ప్రారంభమై స్టేట్, జోనల్, ఫైనల్ దశల్లో పోటీలు జరుగుతాయని అన్నారు. ఆసక్తి ఉత్సాహం ఉన్న విద్యార్థులు https://www.rbi90quiz..in వెబ్ సైట్లో పేర్లు నమోదు చేసుకోవాలని, 2024 సెప్టెంబర్ 1 నాటికి 25 ఏళ్ల వయసులోపు ఉండి ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ పోటీలకి అర్హులని వారు తెలియజేశారు. ఈ క్విజ్ లో పాల్గొనేందుకు ఒక కళాశాల నుంచి ఎంతమంది అయినా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చుని, ఆంగ్లం హిందీ భాషల్లో పోటీ ఉంటుందని, దేశ, అంతర్జాతీయ ఆర్థిక వ్యవహారాలు, ఆర్బిఐ డిజిటల్ కరెన్సీ, ఆర్థిక వ్యవస్థ, చరిత్ర, క్రీడలు, సాహిత్యం, శాస్త్ర సాంకేతిక, సమకాలిని అంశాలకు సంబంధించిన ప్రశ్నలు మల్టిపుల్ ఛాయిస్ గా ఇస్తారని, దీనిలో ప్రైజ్ మనీ వివరాలు స్టేట్ లెవెల్ లో మొదటి బహుమతి రెండు లక్షలు, ద్వితీయ బహుమతి లక్షన్నర, తృతీయ బహుమతి లక్ష ఉంటుందని అదేవిధంగా జోనల్ లెవెల్ లో ఐదు లక్షలు, నాలుగు లక్షలు, మూడు లక్షలు, నేషనల్ లెవెల్ లో పది లక్షలు, ఎనిమిది లక్షలు, ఆరు లక్షలు అందజేస్తారని, రిజిస్ట్రేషన్ చివరి తేదీ ఈనెల 17 వరకు ఉంటుందని, ఆన్లైన్ క్విజ్ ఈనెల 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఆన్లైన్ క్విజ్ కాంపిటేషన్ జరుగుతుందని అర్హులైన ప్రతి విద్యార్థి క్విజ్ లో పాల్గొని సర్టిఫికెట్ పొందవచ్చునని ప్రతిభ కనబరిచి బహుమతి కూడా పొందవచ్చునని అవకాశం వినియోగించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి ఎమ్మెల్యే జారే

### విధినిర్వహణలో సెల్ ఫోన్ వాడకం నిషేధం తీర్మానం చేపించిన ఎమ్మెల్యే జారె జారే ఆదినారాయణ



**క్షర విజేత దమ్మపేట:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్వగ్రామం గండుగులపల్లిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి.ఉపాధ్యాయులతో సమీక్షాసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తను చిన్నతనంలో ఈపాఠశాలలోనే చదువుకు న్నానని.తను ఈ స్థాయిలో ఉన్నానంటే ఆ రోజుల్లో చదువుచెప్పిన గురువుల ప్రోత్సహం చాలా విలువైనదని తన బాల్యాన్ని గుర్తుచేసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు పాటలు భోదించే సమయంలో పాఠశాల విధినిర్వహణలో ఉన్నప్పుడు ఎట్టిపరిస్థితులలో కూడా సెల్ ఫోన్ ఉపయోగించవద్దని అందువల్ల విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందని. అశ్వారావుపే ట.నియోజకవర్గంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలలకు ఈ రోజు నుంచి ఇది వర్తిస్తుందని అత్యవసరం అయితే తప్ప మిగిలిన సమయంలో సెల్ ఫోన్ ఉపయోగి ంచవద్దని ముందుగా గండుగులపల్లి అన్ని ప్రభుత్వ పాఠశాలలనుంచే ఈ కార్యక్రమం మొదలు పెట్టానని. తెలిపి ఉపాధ్యాయులతో సెల్ ఫోన్ వాడాభోమని తీర్మానం చేపించారు.నియోజకవర్గంలో ప్రతి ఉపాధ్యాయుడు అంకిత భావంతో పని చేసి ఉత్తమ ఫలితాలు సాధించి నియోజకవర్గాన్ని విద్యారంగంలో ముందుంచాలని.విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే క్షమించేది లేదని తెలియజేసారు.ఆ తర్వాత విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి

### చాకలి బుచ్చప్ప





**అక్షర విజేత/మరికల్ / ధన్వాడ:**భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని, తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వాములతో పోరాడిన మహిళ చాకలి ఐలమ్మ అని నారాయణపేట జిల్లా రజక సంఘం కార్యదర్శి చాకలి బుచ్చప్ప అన్నారు. మంగళవారం మరికల్ మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాకలి బుచ్చప్ప మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వాములతో పోరాడి తన భూమిని లాక్కోవడానికి వచ్చిన భూస్వాములతో విరోచితంగా పోరాడి తన భూమిని దక్కించుకున్న వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరబసంత్, సూరిటి చంద్రశేఖర్, చాకలి బుచ్చన్న, బెలగొంది వీరన్న, బొంబాయి నారాయణ, వెంకటేష్, పేరి రామకృష్ణారెడ్డి, దండు రాములు, విజయ్, చిన్న బాలు, రవిగౌడ్, కొండన్న, రామకృష్ణ, తిరుమలయ్య, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# చిన్నోనిపల్లి,నాగర్ దొడ్డి ముంపు గ్రామాల ప్రజలకు అత్యవసర ఆర్థిక సహాయం అందించాలి



**అక్షర విజేత గట్టు:** మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో విన్నవించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గద్వాల ప్రాంతంలోని చిన్నోనిపల్లి నాగర్ దొడ్డి గ్రామాల ముంపు ప్రాంతాలు పూర్తిగా వరదనీటిలో మునిగిపోయాయి.వరదనీరు ఇళ్లల్లోకి చేరుకున్నాయి.దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు.వీరికి కేటాయించిన పునరావాస కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు వీరికి అత్యవసర సహాయ కింద తక్షణ ఆర్థిక సాయం అందజేయాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరారు.ఈ రోజు హైదరాబాద్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ముంపు గ్రామాల సమస్యలపై మంత్రికి విన్నవించారు.గత కొన్ని రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని భారీ వర్షాలతో చిన్నోనిపల్లి,నాగర్ దొడ్డి ప్రాంతాలు పూర్తిగా వరదనీటితో నిండిపోయింది.అక్కడ నివసిస్తున్న ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వీరు ఆర్ఆర్ సెంటర్ల కు వెళ్లి నివసించడానికి అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.అలాగే ముంపు ప్రాంతాల నుంచి ఆర్ ఆర్ సెంటర్ కు వెళు తున్న ప్రజలకు అత్యవసర ఆర్థిక సహాయం చేయాలని కోరారు దీనికి ఇరిగేషన్ మంత్రి గారు సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ కి ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# వరద బాధితులకు సహాయం అందించండి ఎమ్మెల్యే : మట్టా




**అక్షర విజేత / సత్తుపల్లి :** ఖమ్మం వరద బాధితులకు సహాయం అందించడానికి సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు ముందుకు రావాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ పిలుపునిచ్చారు. సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు ఖమ్మం కోసం మనమంటూ ఖమ్మం వరద బాధితుల కుటుంబాలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు మంగళవారం ఆటోల్లో ఖమ్మానికీ పంపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరద బాధితులకు సహాయం చేయడానికి ముందుకు వచ్చిన గ్రామ ప్రజలను, కాంగ్రెస్ నాయకులను అభినందించారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ




**అక్షర విజేత గద్వాలటౌన్:** నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు వీరనారి చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు గద్వాల పట్టణంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి పేద ప్రజల భూములను కాపాడటం కోసం రజాకార్ల అరాచకాలపై తెలంగాణ గడ్డపై భూమి కోసం,భుక్తి కోసం,విముక్తి కోసం యుద్ధం చేసిన మహనీయురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను సమితి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించి ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వామన్ పల్లి రంగస్వామి,గద్వాల పట్టణ నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్,కె.టి.దొడ్డి మండల నాయకులు భీమన్ గౌడ్,జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు..

## రజాకార్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన వీరనారి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు



**అక్షర విజేత ఎర్రుపాలెం:** మహిళా శక్తికి ప్రతీకగా నిలిచి భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఆయుధము చేత పూని పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప పోరాట యోధురాలు మన తెలంగాణ ఐలమ్మన్నారు. వీర వనిత 39వ వర్ధంతిని ఎరుపాలెం మండల రజక సేవా సంఘం ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో రజక సంగం ప్రధాన సలహాదారుడు తుపాకుల నాగేశ్వరావు సాకల ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రజాకర్ల అరాచకాలతో ఆగ్రహించిన ఎందరో త్యాగదనుల వీరోచిత పోరాటాలకు బానిస సంఖ్యలను తెంచుకొని ఆంధ్ర మహాసభ సంఘం నడిపించిన ఉద్యమంలో పోరాట స్ఫూర్తిని రగిలించిన చైతన్య మూర్తి చిట్యాల ఐలమ్మ అని పేర్కొన్నారు. రజక కులంలో పుట్టి పెత్తందారుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తించిన వీరనారని, రజాకార్ల దేశముక్ ల ఆగడాలను చీల్చి చెండాడిన ధీరోత్తమురాలు ఐలమ్మని కొనియాడారు. కార్యక్రమంలో అధ్యక్షులు మల్లవరపు బాలాజీ, ప్రధాన కార్యదర్శి పంతంగి గోపిరాజు,తలుపులు విజయబాబు,కుడుపుకంటి ఉద్దండు తదితరులు పాల్గొన్నారు

# గజనాణ మహోత్సవంలో భాగంగా గణపతిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి



**అక్షర విజేత గద్వాల:**గణపతి హోమం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి గద్వాల జిల్లా కేంద్రంలోని బీరెల్లి చౌరస్తా నందు ఛత్రపతి సేన ఆధ్వర్యంలో ప్రతిష్టించిన మట్టి వినాయకుని పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి పాల్గొని మట్టి గణపతి కి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీర్థప్రసాదాలు తీసుకోవడం జరిగినది గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గణపతి హోమంలో కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే సతీమణి పాల్గొనడం జరిగింది ఎమ్మెల్యే సతీమణికి జములమ్మ ఆలయం కమిటీ చైర్ పర్సన్ గాయత్రి సతీష్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు అనంతరం ఛత్రపతి సేన ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ఎమ్మెల్యే సతీమణి తనయుడు ప్రారంభించి భక్తులకు వడ్డించడం జరిగింది ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని ప్రతి సంవత్సరం జరుపుకోవాలి మట్టి వినాయకుడిని పూజించాలి పర్యావరణాన్ని కాపాడాలని అని తెలిపారు. గణేష్ ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గం లో రైతులకు దిన దిన అభివృద్ధి చెందాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా స్వామి వారిని కోరుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ చైర్ పర్సన్ గాయత్రి సతీష్,మహిళా నాయకురాలు మధుమతి, నాయకులు సాయి శ్యామ్ రెడ్డి, బెకన్న నవీన్ రెడ్డి,మహబూబ్, వెంకటేష్,యోగి,ప్రదీప్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# యస్సి వర్గీకరణ విజయోత్సవ సభ కరపత్రాలు విడుదల

### ఎంపీఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి బాలరాజ్ మాదిగ





**అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ:** రాష్ట్ర కార్యదర్శి జోగు రామస్వామి మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం ధన్వాడ మండలం మంది పల్లిగ్రామంలో రాష్ట్ర విజయోత్సవ సభ కరపత్రాలు విడుదల చేశారు. మూడు దశాబ్దాల సుదీర్ఘ సామాజిక, ఉద్యమానికి అలుపెరుగని పోరాటానికి సామాజిక న్యాయం ఉంది అని సామాజిక న్యాయం అమలు కావాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పును స్వాగతిస్తూ SC వర్గీకరణ విజయోత్సవ సభ తేది 21/09/2024, సమయం :11:30 నిమిషాలకు ఉదయం సూర్యచంద్ర కన్వెన్షన్ హాల్ మరికల్ మండల కేంద్రంలో ,నిర్వహించడం జరుగుతుంది. కావున మంది పల్లి గ్రామము నుండి మాదిగలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభకు ముఖ్య అతిథులుగటి ఎంపీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ , రాష్ట్ర అధ్యక్షులు సిరిసనోల్ల బాల్ రాజు మాదిగ , పాల్గొందురు. ఈ కార్యక్రమంలో టిఎంపీఆర్ఎస్ నాయకులు సీమ మాసన్న సీమ రాఘవేందర్ మాజీ సర్పంచ్ వెంకటయ్య, బోడి తిరుపతయ్య ,రాములు కనకప్ప ,రవి ,వెంకటయ్య, రాఘవేందర్ ,పరమేష్, నర్సింలు ,మణెమ్మ, దేవమ్మ, శారదమ్మ, లావణ్య, కనకమ్మ, మమత, తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రలైజ్డ్ కిచెన్ విధాన ఆలోచన విరమించుకోవాలి

### కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి - ఏఐటీయూసీ డిమాండ్




**అక్షర విజేత / మరికల్ / ధన్వాడ :** డీఈఓ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో కార్మికుల నిరసన...తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 22 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వంటలు వండి పెడుతున్న 54,200 మంది మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ఉపాధికి విఘాతం కలిగించే సెంట్రలైజ్డ్ కిచెన్ ఆలోచన విరమించుకోవాలని ఏఐటియుసి నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ లు డిమాండ్ చేశారు.ఏఐటియుసి రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం నాడు నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు... ఈ సందర్భంగా కొండన్న వెంకటేష్ లు మాట్లాడుతూ కట్టు బానిసల్లాగ వెట్టిచాకిరి చేస్తున్న ప్రభుత్వ రంగ మధ్యాహ్న భోజన కార్మికులకే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ర రాసిన రాజ్యాంగ హక్కుల అమలు కావడం లేదని, అప్పులు చేసి తిప్పలబడి వంటలు వండి పెడితే ప్రభుత్వాలు నెలలు తలబడి బిల్లులు ఇవ్వడం లేదని, ఐదు మాసాల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని వారన్నారు. బావి భారత పౌరుల ఆరోగ్యకర అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమైందని, కార్మికుల శ్రమను గుర్తించి నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, అక్షయపాత్ర, హరే రామ హరే కృష్ణ లాంటి స్వచ్ఛంద సంస్థల చేతుల్లో పాఠశాల విద్యార్థుల భవితను ఉంచడం సరైనది కాదని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వమే బియ్యం తో పాటు కోడిగుడ్లు గ్యాస్ సిలిండర్లు తదితరాలు ప్రభుత్వమే సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు..గుర్తింపు కార్డులు, పిఎఫ్ ఈఎస్ఐ గ్రాట్యుటీ 5000 పెన్షన్, ప్రమాద బీమా 20 లక్షలు, సహజ మరణ బీమా 10 లక్షల చొప్పున కార్మికులందరికీ వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో గారికి పలు డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కార్మిక సంఘం నాయకులు జమీర్ అలీ రేఖ లక్ష్మి పార్వతమ్మ తాయమ్మ రాజా రెడ్డి సాయమ్మ అనిత పద్మ వెంకటమ్మ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీరవనిత చాకలి ఐలమ్మ



**అక్షర విజేత గద్వాల టౌన్:** వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పట్టణ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ భూమి కోసం,భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను,పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని సరితమ్మ అన్నారు కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటాన్నికి జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పట్టణ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం సరితమ్మ మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చిట్యాల చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తిదాయకమని,తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,బహుజన వర్గాల స్ఫూర్తి ప్రదాత,చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమే త్యాగాలను,పోరాటస్ఫూర్తిని వృధా కాదని నాటి కాలంలోనే,తన హక్కుల సాధన కోసం న్యాయస్థానాల్లో చట్టపరమైన పోరాటం చేసిన ప్రజాస్వామిక వాది,సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చిట్యాల ఐలమ్మ,మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చిట్యాల ఐలమ్మ అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు అల్వాల రాజశేఖరరెడ్డి,మహ్మద్ ఇసాక్,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, నాగేంద్ర యాదవ్,కౌన్సిలర్లు నరహరి గౌడ్,మహేష్, శ్రీమన్నారాయణ,నాగరాజు, కొటేష్,జమ్మిచేడు సురేష్,పెదొడ్డి రామకృష్ణ,తిమోతి,భాస్కర్ యాదవ్, నాగరాజు, మ్యడం రామకృష్ణ, రంజిత్, విజయ్,ఎకే వెంకటన్న ఈశ్వర్,మధు, సామి,ఎల్లప్ప ధరూర్ రవి టిపిసిసి గద్వాల నియోజకవర్గ కో ఆర్డినేటర్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి ఐలమ్మ జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి: సిపిఐ



**అక్షర విద్యుత్ వనపర్తి ప్రతినిధి:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి ఉత్సవాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సిపిఐ, సిపిఐ అనుబంధ సంఘాల జిల్లా నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తి అంబేద్కర్ చౌక్ లో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి కళావతమ్మ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ, వనపర్తి పట్టణ కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు జె రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎత్తంమహేష్, చందు తదితరులు మాట్లాడారు. సిపిఐ నాయకత్వంలో నిజాం నియంతత్వ సర్కారును కూల్చి, తెలంగాణ ప్రజల బానిసత్వం నుంచి విముక్తికి ప్రజల పక్షాన చేసిన ఐలమ్మ సాగించిన పోరాటం అపూర్వ మన్నారు. పోరాటంలో అనేక కష్టనష్టాలను చవి చూశారన్నారు. అలాంటి వీరవనిత జయంతి వర్ధంతులను అధికారికంగా జరపటం సమచితమన్నారు. ఈనెల 26వ తేదీన ఐలమ్మ జయంతి ఉందని దాన్ని అధికారికంగా జరపాలన్నారు. 2022లో అప్పటి కెసిఆర్ ప్రభుత్వం ఐలమ్మ జయంతి వర్ధంతి వేడుకలను అధికారికంగా జరిపేందుకు ఉత్తర్వులు ఇచ్చి, అమలు కూడా చేసిందని, దాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలన్నారు. ఆమె స్ఫూర్తితో మహిళా లోకం తమ సమస్యలపై ఉద్యమిం చాలన్నారు.యువత ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సిపిఐ, సిపిఐ అనుబంధ సంఘాల నేతలు ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమాలను నిర్మించాలన్నారు. సిపిఐ, సిపిఐ అనుబంధ సంఘాల నాయకులు కళావతమ్మ, శ్రీరాము, గోపాలకృష్ణ, మహేష్ ఎర్రకురుమయ్య, జయమ్మ, శిరీష, ప్రవళిక, అనిత, రాంబాబు, స్వామి, మోహన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ అండ

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ- వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి:**వనపర్తి మండలం, వనపర్తి పట్టణానికి సంబంధించిన 123 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మేఘారెడ్డి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని సంక్షేమ అభివృద్ధి పథకంలో పేదవాడి మహిళా సంఘాల బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ పెద్ద పీఠం ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తాయని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలు నేరుగా అందుతాయని ఎవరు కూడా దళారుల నమ్మి మోసపోకూడదని ఆయన సూచించారు కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, %వఇ% ఎంపీపీ కిచ్చారెడ్డి, ఎక్స్ జడ్పిటిసి వెంకటయ్య, ఖిల్లా ఘనపురం సింగిల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి చరణ్ రెడ్డి, వనపర్తి నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, సత్యాశీల రెడ్డి, పట్టణ ప్రముఖ వైద్యులు పగుడాల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్స్ నక్క రాములు భాష నాయక్ సత్యం సాగర్, విభూది నారాయణ, శరవంద శ్యాం కుమార్, వినోద్ గౌడ్ ,షఫీ చ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## డీజే మోగిస్తే యజమానులకు మోతే స్థానిక ఎస్సై నందికర్

## ఏ గ్రామాలకు డిజె సౌండ్ అనుమతి ఇవ్వలేదు

## నిబంధనలను అతిక్రమించినట్లయితే వారిపై చట్టపరమైన చర్య



**అక్షర విజేత వీపనగండ్ల:** వీపనగండ్ల మండల పరిధిలో ఏర్పా టుచేసిన వినాయ కుల మండపాల దగ్గర డిజె సౌండ్ వాడినట్లు అయితే డీజే యజమానుల పైన బైండోవర్ కేసు నమోదు చేస్తామని ఎస్ఐ నందికర్ తెలిపారు. మండల పరిధిలోని ఏ గ్రామాలకు డిజె సౌండ్ అనుమతి ఇవ్వలేదని ఒకవేళ ఎవరైనా నిబంధనలో అతిక్రమించినట్లయితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా డిజె సౌండ్ పరికరాలను సీజ్ చేసి కోర్టులో అప్పగిస్తామని తెలిపారు. వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్టించిన ప్రతి ఒక్కరూ తప్పకుండా పోలీస్ అనుమతి తీసుకోవాలని అదేవిధంగా ఆన్లైన్లో అనుమతి తీసుకున్న క్యూఆర్ పత్రాలు మండపాల దగ్గర ఏర్పాటు చేసుకోవాలని సలహా ఇచ్చారు. వినాయక మండపాల యజమానులు పోలీసు వారికి సహకరించి పండుగను భక్తిశ్రద్ధలతో ఆహ్లాదకరంగా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు.

# వీరనారి ఐలమ్మ మహిళలకు స్ఫూర్తి మహిళా సమాఖ్య నేతలు




అక్షర విజేత వనపర్తి ప్రతినిధి:వీరనారి ఐలమ్మ మహిళకు స్ఫూర్తి కావాలని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) నేతలు ఆకా ం చారు. వనపర్తి ఆఫీసులో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధు రాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను భారత జాతీయ మహిళా సమాఖ్య వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఐలమ్మకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగాభారతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు పి కళావతమ్మ, వనపర్తి పట్టణ కమిటీ కన్వీనర్ జయమ్మ, కో- కన్వీనర్లు శిరీష, భూమిక, సునీత, జయశ్రీ మాట్లాడారు. చదువు రాకపోయినా, కష్టాలు ఎదురైనా పరిస్థితులకు ఎదురొడ్డి ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ విముక్తికై పోరాడారన్నారు. మహిళలు, బాలికలపై సామూహిక అత్యాచారాలు, హత్యలు, హత్యాచారాలు, లైంగిక వేధింపులు జరుగుతు న్నాయని చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. కల్పన ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలి ట్రాఫిక్ ఎస్ఐ



**అక్షర విజేత గద్వాల టౌన్:** జోగు లాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ ఎస్ఐ ప్రతి వాహన దారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని,లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్సైబాల చంద్రుడు హెచ్చరి ంచారు. మంగళవారం గద్వాల్ పట్టణంలోని సర్కిల్ కార్యాలయ పరిధిలో వాహనాలకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్సులు లేనివారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని,వాహనాలకు సంబం ధించిన రికార్డులన్నీ కలిగి ఉండాలన్నారు.ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవన్నారు.లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దని,చట్టరీత్యా నేరమని ఆయన అన్నారు అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు.సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ మద్యం సేవించి వాహనాలు నడప రాదని,వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖ వారికి సహకరించాలని కోరారు వాహనాల నెంబర్లు కనిపించకుండా ఉండేందుకు రకరకాల పద్ధతులు కొనసాగిస్తుండటంతో పాటు వాహనాల నెంబర్లను టాంపరింగ్ చేయడం,ట్రిపుల్ రైడింగ్,పెద్ద పెద్ద శబ్దాలు వచ్చేల వాహనాలకు అదనపు సైలెన్స్ ర్లను బిగించి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వాహనాలపై ప్రధాన దృష్టి కేంద్రీకరించి చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ సిబ్బంది రమేష్,యూగేందర్, తిమ్మప్ప, శివకుమార్ పాల్గొన్నారు.

# బొజ్జ గణపయ్యకు భక్తులకు అన్నదానం

**- బాలగంగాధర తిలక్ త్రీ టౌన్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్**



అక్షర విజేత ఖమ్మం:- నగరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగాజరుగుతున్నాయి. ఖమ్మం నగరం త్రీ టౌన్ ఏరియాలోఆయాసెంటర్లోఏర్పాటుచేసిన గణేష్ మండపాలలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు,3 టౌన్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాల గంగాధర్ తిలక్ పూజలలో పాల్గొన్నారు ఫోర్ వీలర్స్ ది ఆటో టెక్నీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ కాణిపాక విగ్నేశ్వర 21వ మహోత్సవం ఘనంగా జరుగుతుంది. నిర్వాహకులు కార్యక్రమంలో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. స్వామివారి దీక్ష తీసుకున్న భక్తులకు ఈరోజు జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని తిలక్ పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో మహంకాళి, మల్లికార్జునరావు గుజ్జుల వెంకటరెడ్డి, బానోతు రాందాస్ నాయక్కనకం రామకృష్ణ,గంగవరపు శ్రీనివాసరావ ,గూడెపునాగరాజు కేతం కృష్ణమూర్తి స్వాములు తదితరులు పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాలు, వరదల వలన ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని యర్రం తెలిపారు.ప్రజలందరినీ ఇబ్బందుల నుంచి గట్టెక్కించి వారి జీవితాలు సుఖశాంతుల తో వర్ధిల్లేలా స్వామివారు కరుణించ చాలని తిలక్ గ ణేష్ ను ప్రార్థించా రు.గణేష్ మండపాల నిర్వాహకులు ఆధ్యాత్మిక క్రమశిక్షణను పాటించి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కూడ తిలక్ కోరారు.

## సింగరేణి బాధితులకు వెంటనే న్యాయం చేయాలి ఎమ్మెల్యే : మట్టా

**- సింగరేణి బాంబు పేలుళ్ల వలన నష్టపోయిన వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేయాలి**

**బాధితులకు న్యాయం చేయకపోతే న్యాయ పోరాటానికి సిద్ధం**

అక్షర విజేత / సత్తుపల్లి : సింగరేణి బాంబు పేలుళ్ల వలన నష్టపోయిన బాధితులకు సింగరేణి యాజమాన్యం పూర్తిస్థాయిలో న్యాయం చేయకపోతే బాధితులతో కలిసి న్యాయ పోరాటానికి సిద్ధమని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ హెచ్చరించారు. సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలో సింగరేణి బాంబు పేలుళ్ల వలన దెబ్బతిన్న ఇళ్ళు, భారీ వర్షాలు, వరదలకు పడిపోయిన ఇళ్లను ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం కిష్టారం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వారిని కలుసుకొని సమస్యలు తెలుసుకున్నారు. బాధితులు ఇళ్ళు ఎప్పుడు కూలిపోతాయోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం సాగిస్తున్నామని ఎమ్మెల్యేకు తమ బాధలు చెప్పుకొని కన్నీటి పర్యంతమయ్యారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వ మోసపూరిత మాటలు విని, గత బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హామీలు నమ్మి నట్టేట మునిగిపోయామని బాధితులు ఆవేదనను వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు నెలల్లో బాధితులకు సింగరేణి యాజమాన్యం పూర్తి స్థాయిలో న్యాయం



చేయకపోతే సింగరేణి నీ ముట్టడిస్తామని, న్యాయం జరిగే వరకు పోరాటాలు చేస్తామన్నారు. తమ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు, సింగరేణి సిఎండి, జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం షాలేంరాజు, పీవో నరసింహారావు, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, నరుకుళ్ళ అప్పారావు, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వర్కర్స్‌కి పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలి



అక్షర విజేత ధరూర్:జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గం ధరూర్ మండలం లో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టీ యూ అనుబంధ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్ మండల ఎంపీడీవో కి మెమోరెన ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పీ డీ ఎస్ యూ గ్రామ పంచాయతీ జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ అలాగే జిల్లా అధ్యక్షుడు హరీష్ లు మాట్లాడుతూ ధరూర్ మండలంలోని గ్రామపంచాయతీ లో దాదాపుగా 8 నెలల జీతాలు ఇవ్వాలని కోరుతూ గ్రామ పంచాయతీ వర్కర్స్ కు నెలల తరబడి పెండింగ్లో ఉన్న జీతాలు రాకుంటే ఏమి తిని బతకాలి ఎలా పని చేయాలి జిల్లా కలెక్టర్ స్పెషల్ నిధుల నుంచైనా వెంటనే జీతాలు చెల్లించాలి ప్రతినెల నెల జీతాలు చెల్లించాలి మల్టీపర్పస్ వర్కర్లను వెంటనే పర్మినెంట్ చేయాలి రెండు నెలల నుండి ఎనిమిది నెలల వరకు పెండింగ్లో ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్ల వేతనాలను వెంటనే చెల్లించాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని లేని ఎడల రానున్న వర్షాకాలం సీజన్లో గ్రామపంచాయతీ సిబ్బంది మరో మారు ఆందోళన బాట పట్టక తప్పదని హెచ్చరిస్తున్నాము గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము పెరిగిన ధరలకు అనుకూలంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ నాగన్న, తిమ్మప్ప,శంకరయ్య,సావరన్న బీసయ్య, శంకరమ్మ ,రంగమ్మ, రామకిస్టమ్మ సుజాతమ్మ,అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారం గ్రామంలో ఘనంగా బోనాలు

అక్షర విజేత/మరికల్/ ధన్వాడ: నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని జిన్నారం గ్రామంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు ఊరేగింపుగా బోనాలు తీసుకొని పోలమ్మ గుడి దగ్గరకు బారులుగా వెళ్లి బోనాలు మోసి ఆ దేవతను ఘనంగా పూజించారు ఘనంగా పూజించారు, ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, స్త్రీలు, పెద్దలు పాల్గొన్నారు.

## పౌరాణిక మరియు డప్పు కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**బృందం కెప్టెన్ -బొడ్డు బొందయ్య**



అక్షర విజేత ఖమ్మం :- గత పది సంవత్సరాలుగా డప్పు కళాకారులుగా తెలంగాణ రాష్ట్రం ఆంధ్ర జిల్లాలకు కూడా డప్పు ప్రదర్శనలు ఇస్తూఉన్నాము.ఐనా కూడా గత ప్రభుత్వం నుండి ప్రోత్సహకాలు మరియు గుర్తింపు లేకపోవడం వలన మేము అభివృద్ధి కి నోచుకోలేదు మరియు కుటుంబ పోషణ కష్ట సాధ్యమవుతూ ఆగమ్య గోచరముగా తయారై జీవితాన్ని గడుపుతున్నాము ఈ ప్రభుత్వం మా మీద దయవుంచి ఏ విధమైన అవకాశం ఉన్నా కళాకారుల్ని ఆదుకోవాల్సిందిగా ప్రార్థిస్తున్నాము బాణాపురం కళాకారులు స్వామి వివేకానంద అవార్డు గ్రహీత సీనియర్ కళాకారుడు సింగర్ బొడ్డు బొందయ్య మరియు తోటి బృందం విన్నవించుకుంటున్నాము మా యొక్క డప్పు కళాకారుల సభ్యులు. 1) ఎంగ్రాతి కృష్ణ 2) బొడ్డు వెంకటేశ్వర్లు 3) తోళ్ల ఉసేన్ 4) ఎంగ్రాతి బాబు 5) వేముల ముత్తయ్య

## కార్మికుల, అంగన్వాడి కేంద్రాల సమస్యలను పరిష్కరించండి

**వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ కి వినతి పత్రం**

**ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ.**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి: వనపర్తి జిల్లాలో ఉన్న వివిధ గ్రామాలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల జీతభత్యాలు ప్రభుత్వం సకాలంలో అందించాలని, సమస్యలు పరిష్కరించాలని జీతాలు సరిగా అందకపోవడం కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు కార్మిక కుటుంబాలు రోడ్డు మీద పడిన దుస్థితి అత్యంత బాధాకరం.వారి కుటుంబాలు కూడా గడివలేని స్థితి వారిది, వారు గ్రామాలకు చేస్తున్న సేవ వర్ణనాతీతం అని గుర్తుచేస్తూ ప్రభుత్వం వెంటనే వారికి జీతభత్యాలు ఇవ్వాలని ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది... అలాగే జిల్లాలో కొన్ని గ్రామాల్లో కనీస అంగన్వాడి కేంద్రాలు లేకపోవడం వల్ల అంగన్వాడి టీచర్స్ ఆయాలు అవస్థలు పడుతున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ యొక్క అంశాలపై ప్రభుత్వం త్వరగా దృష్టి సాధించి ఈ సమస్యలను పరిష్కరించాలని తెలియజేస్తూ ఆ పార్టీ నాయకులు అదనపు కలెక్టర్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అశోక్, బలరాం, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ హైడ్రా పేరుతో హైడ్రామా

**రుణమాఫీ ఆందోళనలను పక్కదారి పట్టించేందుకే**

**జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి:** బీజేపీ వనపర్తి జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో సభ్యత్వ ఇన్చార్జి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోక నాథ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు పాత్రికేయ సమావేశంలో ముఖ్యఅతిథి జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి గారు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రతి పోలింగ్ బూత్ లో 200 సభ్యత్వాలు చేయించాలని గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి మద్దతుగా వనపర్తి అసెంబ్లీలో 63,000 మంది బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేశారని ప్రతి ఓటరు కూడా బిజెపి ప్రాథమిక సభ్యత్వం కలిగి ఉండేలా బూత్ లెవెల్, శక్తి కేంద్రం మరియు ఆ పై స్థాయి నాయకులందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.పార్టీలు మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ నాలుగు వారాల్లోగా తేల్చకపోతే తామే చర్య తీసుకుంటామని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని పార్టీలు మారిన ఎమ్మెల్యేలను ప్రజలు రాళ్లతో కొట్టాలన్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో కండువా వేసి పార్టీలో చేర్చుకుంటున్నారని మరి ఇప్పుడు ఎవర్ని రాళ్లతో కొట్టాలో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని బిజెపి డిమాండ్ చేస్తుందని, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ రాజ్యాంగ పీఠికలను చేతిలో పట్టుకొని తిరిగితే సరిపోదనిరాజ్యాంగాన్ని అనుసరించి పార్టీలు మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించి ఎన్నికలకు వెళ్ళే సత్తా రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డికి ఉందో లేదో తెలియజేయాలని బీజేపీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు.హైడ్రా విషయంలో బిజెపి పార్టీ స్పష్టమైన నిర్ణయంతో ఉన్నదని చిన్న చిన్న ఇల్లు కట్టుకొని జీవనం సాగిస్తున్న పేదల ఇల్లు కులగొట్టడం బిజెపి వ్యతిరేకిస్తుందని ఆకాశ హార్మ్యాలు, కాలేజీలు,ఫామ్ హౌజులు నిర్మించుకున్న బడా బాబుల పైన తీసుకున్న చర్యలను బిజెపి స్వాగతిస్తుందని కెసిఆర్ ప్రభుత్వంలో కూడా మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీలో మరియు ఎన్ కన్వెన్షన్ సెంటర్ అక్రమ నిర్మాణాలని తేల్చి ఒకటి అర కూల్చివేసి కెసిఆర్ కుటుంబీకులను కలిసి సెటిల్మెంట్ చేసుకుంటే కూల్చివేతలు ఆగిపోయాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కొన్ని నిర్మాణాలు కూల్చివేసి భయభ్రాంతులకు గురిచేసి సెటిల్మెంట్ చేస్తున్నాడని,నేటికి కూడా రుణమాఫీ 50% కాకపోవడంతో రైతులు బ్యాంకుల వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని మేడ్చల్ జిల్లాల్లో సుధాకర్ రెడ్డి అనే రైతు మాఫీ కానందుకే ఎమ్మార్వో ఆఫీసు ముందు మెట్లకు ఉరిపోసుకొని చనిపోయాడని రుణమాఫీ కాని రైతుల ఆందోళనలను పక్కదారి పట్టించేందుకే హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైడ్రామా నడిపిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు సమావేశంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ జిల్లా సభ్యత్వ ఇంచార్జి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్య రెడ్డి వెంకట్ రెడ్డి సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు బి శ్రీశైలం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ యు మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు జిల్లా ఉపాధ్యక్షులు బి కుమారస్వామి ఏ సీతారాములు శ్రీమతి సుమిత్రమ్మ కార్యదర్శులు ఎం చెన్నయ్య కే శివారెడ్డి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు మోర్చాల జిల్లా అధ్యక్షులు అశ్విని రాధా రాజశేఖర్ గౌడ్, రవి నాయక్ రాఘవేందర్ గౌడ్ గంధం ప్రవీణ్ మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు వారణాసి కల్పన పంచాయతీరాజ్ సెల్ కన్వీనర్ విక్రమ్ మండల అధ్యక్షులు కావలి తిరుపతయ్య బుచ్చిబాబు గౌడ్ అజయ్ గౌడ్ విష్ణువర్ధన్ నారాయణ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రజకుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

**-ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి - ఎమ్మెల్యేమేఘా రెడ్డి**




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి:** రజకుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందని, వనపర్తి నియోజకవర్గ పరిధిలోని రజకుల సమస్యల పరిష్కారాన్ని తాను ఎల్లవేళలా సహకరిస్తానని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ఆయన మొదటగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారులిఖి అనంతరం వనపర్తి బస్టాండ్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో ఎంఎల్ఏ పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారులిఖిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులకు కావలసిన దోబి గట్ల ఏర్పాటు, సంఘ భవనాల నిర్మాణం ఇతరత్రా సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తానని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రజకులందరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతాయన్నారులికార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, %వఞ వీ్రా% కిచ్చారెడ్డి, %జుఞ గ్రుజ% వెంకటయ్య, ఖిల్లా ఘనపురం సింగిల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి చరణ్ రెడ్డి, వనపర్తి నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, రజక సంఘం సభ్యులు జీజే శ్రీనివాసులు, సత్యాశీల రెడ్డి, పట్టణ ప్రముఖ వైద్యులు పగుడాల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్స్ నక్క రాములు భాష నాయక్ సత్యం సాగర్, విభూది నారాయణ, శరవంద శ్యాం కుమార్, వినోద్ గౌడ్ కూరగాయల రవి షఫీ చుక్క రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేనేత వ్యవసాయ జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చిత్రపటములకు పాలాభిషేకం

**అక్షర విజేత ఖమ్మం:**–హైదరాబాదు లలిత కళాతోరణం లో జరిగిన చేనేత కార్మికులు మరియు నేత కార్మికుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత కార్మికులు వివిధ బ్యాంకులలో తీసుకున్న 30 కోట్లు రూపాయలు మాఫీ చేస్తున్నట్లు మరియు ఐ ఐ హెచ్ టి కు కొండ లక్ష్మణ్ బాపూ జి పేరు పెట్టినందుకు పాత బకాయిలు చేనేత కార్మికుల 290 కోట్లు మంజూరు చేసినందుకు మరియు చేనేత కార్మికులు ఎన్ని సంవత్సరాలు నేసిన అన్ని సంవత్సరాలు చేనేత భీమా వర్తిస్తుంది అని టెస్కో ఎన్నికల జరిపించేందుకు ఆదేశాలు జారీ చేసినందుకు ఖమ్మంలో ముఖ్యమం త్రి కి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటములకు పాలాభిషేకం చేయడం జరిగింది. తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు ఖమ్మం కార్పొరేటర్ కమర్తపు మురళి గారు పాల్గొని ముఖ్యమంత్రి, మరియు మంత్రి గారికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు, తాటి శీను,




పెండెం జనార్ధన్, బండారు శీను ,పిల్లలమర్రి కొండలరావు, దుస్సా సత్యనారాయణ ,పులిపాటి సంపత్ ,గుడ్ల శీను, గుడ్ల వీరభద్రం , మసనం సీతారామయ్య, గురు లింగం, దార్న రాజశేఖర్, బండారు, దాసరి వెంకటేశ్వర్లు, పారుపల్లి సత్యనారాయణ, కుసుమ హనుమంతరావు, బండారు కనకయ్య, ఊరుకొండ చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి వనిత చాకలి ఐలమ్మ మహిళలకు స్ఫూర్తి



**అక్షర విజేత రాజోలి:** అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మంగళవారం రోజు అంబేద్కర్ విగ్రహం ముందు కెవిపిఎస్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి జరుపుకోవడం జరిగింది ముందుగా నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలదండ వేసి పూలతో నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం భూస్వాముల వ్యక్తుల చాకిరి విముక్తి కోసం అల్లుపెరుగని పోరాటం చేసినటువంటి తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు చాకలి ఐలమ్మ తన చంటి పిల్లను కొంగుకి వీపున చుట్టుకొని రోకలిబండతో పోరాటం చేసిన వీరవనిత అని నాయకులు అన్నారు.కష్టపడే వారిదే భూమి అని పేదల నుంచి బలవంతంగా లాక్కున్న భూములనుంచి పోరాటం చేసి కాపాడగలిగిన వీరవనిత చాకలి ఐలమ్మ అని నాయకులు కొనియాడారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిప్పన్న,మాజీ ఉపసర్పంచ్ గోపాల్,ఉద్యమాల నాయకుడు తుమ్మలపల్లె గోపాల్ రెడ్డి,కెవిపిఎస్ మండల కార్యదర్శి విజయ్ కుమార్,శీలన్న,షెడ్రెక్,రజక సంఘం నాయకులు మద్దిలేటి రైతులు పాల్గొన్నారు.

## ఆర్అండ్ ఆర్ సెంటర్లో కొనసాగుతున్న పనులు



**అక్షర విజేత గట్టు:** జోగులాంబ గద్వాల నియోజకవర్గం గట్టు మండలం చిన్నోనిపల్లి గ్రామంలో రిజర్వాయర్ లో ముంపుకు గురైన గ్రామస్తులకు కొత్త ఆర్ అండ్ ఆర్ సెంటర్లో రెండు టీములు గట్టు తాసిల్దార్ సరిత రాణి మల్దకల్ తాసిల్దార్ జుబేర్ ఇంటింటికి పట్టా సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేస్తూ వారికి ప్లాట్లను కేటాయించే పనులు ముంబరంగా కొనసాగాయి మరియు అదేవిధంగా విద్యుత్ సిబ్బంది మరమ్మతులు విద్యుత్ స్తంభాల దగ్గర సరి చేయటం అదేవిధంగా మిషన్ భగీరథ పైప్ లైన్ల పనులు కొనసాగుతున్నాయి అదే విధంగా ముంపు బాధితులకు భోజన వసతి ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాలను అన్నిటిని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పర్యవేక్షిస్తూ ముందుకు పోతున్నట్లు మాజీ ఎంపీపీ జె.విజయ్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ గట్టు ఎంపీపీ విజయకుమార్ తాసిల్దార్లు సరితరాణి మల్లకల్ తాసిల్దార్ జుబేర్ గ్రామస్తులు మాజీ సర్పంచ్ దేవేంద్ర శివన్నగౌడ్,ముద్దిరెడ్డి, తిమ్మారెడ్డి, జయరాం గౌడ్, పాల్గొన్నారు.

# విపత్కర పరిస్థితుల్లో వరద బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

## జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖలీద్ ముబశ్శిర్ ఉజ్ జఫర్



**అక్షర విజేత ఖమ్మం :–**ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వరదలు వచ్చి సర్వం కోల్పోయి నిరాశరులైన మంచి కంటి నగర్ వరద బాధితులను . జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖలీద్ ముబశ్శిర్ ఉజ్ జఫర్ కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని వారికి మానసిక మనో ధైర్యాన్ని నింపారు. సర్వం కోల్పోయి బురదలో కూరుకుపోయిన ఇండ్లు ఎటు చూసిన బాధితులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు అన్నారు వేలాది మంది కట్టుబట్టలతో నిరాశ్రయులయ్యారు అన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో వరద బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇంతటి విపత్తు రావడం చాలా బాధాకరమని లోతట్టు ప్రాంతాలలో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక సేవకు ప్రాధాన్యత ఇచ్చే సంస్థ జమాఅతె ఇస్లామి హింద్ అందుకే ఆపదలో ఉన్న వారికి చేయూత అందించేందుకు తమ సంస్థ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. భూ వాసిపై దయ చూపితే దేవుడు మనపై దయ చూపుతాడు అన్నారు. జమాఅతె ఇస్లామి హింద్ ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో గత వారం నుండి వరద బాధితులకు అన్నదాన కార్యక్రమం, నిత్యావసర సరుకులతో పాటుగా ,చాపలు ,బ్లాంకెట్స్ ఉచిత గ్యాస్ స్టవ్ రిపేర్ కార్యక్రమం నిర్వహించిందని ముందు ముందు మరెన్నో కార్యక్రమాలు నిర్వహించి వరద బాధితులను ఆదుకుంటామని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు తో పాటు జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాదిఖ్ అహ్మద్ రాష్ట్ర మాజి కార్యదర్శి మొహమ్మద్ ఇలియాస్ జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, అబ్రార్ అలీ, షేక్ రఫీ సభ్యుల అబ్దుస్ సుబూర్, నిజాముద్దీన్, గౌస్, యసుఫ్ షరీఫ్, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు

# మహిళా సాధికారతకు మహిళలే కృషి చేయాలి

## పలువురు వక్తల పిలుపు - చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొని

**అక్షర విజేత ఖమ్మం :–** సమాజంలోని అసమానతలు , రుగ్మతలు తొలగిపోవాలంటే మహిళా సాధికారత అవసరమని ఆ మహిళా సాధికారతకు మహిళ లే ముందుకు వచ్చి కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక టీటీడీసీ భవనంలో తెలంగాణ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ వర్ధంతి ని పురస్కరించుకొని , వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి అధ్యక్షతన మహిళా రిజర్వేషన్లు బీసీ మహిళా కోటా అంశంపై జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో పలువురు వక్తలు పాల్గొని ప్రసంగించారు. తొలుత దివంగత నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో మొదట ప్రముఖ ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ గ్రీష్మ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం మహిళలకు ప్రకటించిన రిజర్వేషన్లను త్వరితగతిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలలో బీసీ మహిళల శాతాన్ని బట్టి రిజర్వేషన్లను పెంచాలని సూచించారు. ఇటీవల మహిళ వైద్యురాలిపై జరిగిన అత్యాచారాన్ని తీవ్రంగా మహిళలు ముందుకు వచ్చి వీటిపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. బీసీ మహిళ రాజకీయ రిజర్వేషన్ వేదిక అధ్యక్షురాలు, రచయిత్రి దాసోజు లలిత మాట్లాడుతూ జనాభాలో అత్యధిక శాతంగా ఉన్న బీసీ బీసీ మహిళల కు చట్టసభలలో సముచిత ప్రాధాన్యత , సాధికారత లభించాలంటే ప్రస్తుతం మహిళలకు ప్రకటించిన 33% రిజర్వేషన్లు సరిపోవని , వారి జనాభా బట్టి , రిజర్వేషన్లను 60 శాతం వరకు పెంపొదించి , అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ముస్లిం మహిళలు తమ సాధికారత కోసం తామే ముందుకు వచ్చి , కృషి చేయాలని పిలుపునిచ్చారు. విసికే పార్టీ తెలంగాణ అధ్యక్షులు డాక్టర్ జిలకర శ్రీనివాస్ మాట్లాడుతూ భూమికోసం ,భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి , తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో తమ సాధికారతకు తమ రిజర్వేషన్ల సాధనకు సమాజంలోని అసమానతల నిర్మూలనకు మహిళలు తమ పోరాట పటిమను ప్రదర్శించాలని , ప్రస్తుతం ఆ పోరాటానికి సమయం ఆసన్నమైందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలు సంఘటితంగా ఈ దేశంలో ఉద్యమాలు నిర్మిస్తూ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. బీసీ మహిళ రాజకీయ రిజర్వేషన్ల వేదిక లీగల్ అడ్వైజర్ , అడ్వకేట్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రస్తుత పురుషాధిక్యత సమాజంలో స్త్రీ ,పురుష వివక్షతలు సహజమని , ఈ వివక్షత కారణంగా మహిళలపై వేధింపులు, అత్యాచారాలు , హత్యలు జరగటం సాధారణ అంశంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా



సాగుతున్న ఈ వివక్ష లు , అసమానతల కు కారణం మనువాదమేనని పేర్కొన్నారు. మనువాద కారణంగా దెబ్బతింటున్న మహిళ ఐక్యత అనే విషయాన్ని గమనించి , మహిళలు తమ సాధికారతకు తామే కృషి చేయాలని పిలుపునిచ్చారు. వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి మాట్లాడుతూ మండలాలలో , నియోజకవర్గం కేంద్రాలలో ఇలాంటి సదస్సులు నిర్వహిస్తూ అక్కడి మహిళలను అవగాహన కలిగించడంతోపాటు వారిని చైతన్య పరచాలని , స్థానిక సంస్థలలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలు అధిక సంఖ్యలో ఎన్నిక అయ్యేవిధంగా, మహిళా రిజర్వేషన్ల లో ఈ సామాజిక వర్గాల మహిళలకు ప్రత్యేక కోటా కోసం సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమితి గౌరవ అధ్యక్షురాలు షేక్. నజీమా మాట్లాడుతూ మహిళ సాధికారత తోనే మహిళల హక్కులు నెరవేరుతాయని , ఆ హక్కుల సాధనకు మహిళలు ముందుకు వచ్చి ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సామాజిక కార్యకర్త , రిటైర్డ్ సీఐ పుల్లూరి నాగయ్య , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బాణోతు బద్రు నాయక్ , జర్నలిస్టు శ్రీదేవి , సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి , వేదాంత మౌర్య , రాకేష్ తదితరులు ప్రసంగించగా వీర నారీమణుల ఆశయ సాధన సమితి , బీసీ మహిళ రాజకీయ రిజర్వేషన్ల వేదిక ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు ముందు మహిళలు నిర్వహించిన ర్యాలీ , సదస్సు సందర్భంగా పక్రుద్దీన్ బృందం ఆలపించిన గేయాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బీసీ నాయకురాలు మారోజు సృజన , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక , వీర నారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు కిరణ్మయిమై , విజయ్ , రవీందర్ నాయక్ , శ్రీలత , మిగడ రామారావు, చందు, దామల్ల జయ, లలిత , రవి , గోపి, వీరన్న నాయక్ , శ్రీనివాస్ నాయక్ , లక్ష్మణ్ ,మాధవి , ప్రమీల ,నాగేందర్ , అరుణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శప్రాయురాలు ఐలమ్మ ఎమ్మెల్యే : మట్టా



**అక్షర విజేత / సత్తుపల్లి :** తెలంగాణ రాష్ట్రానికే చాకలి ఐలమ్మ ఆదర్శప్రాయురాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం, సత్తుపల్లి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి మెయిన్ రోడ్డు బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో గల ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వివక్ష, అణచివేతకు వ్యతిరేకంగా స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం పోరాడి బహుజన కులాల కీర్తిని పతాక స్థాయికి చేర్చిన నిప్పు కనిక చాకలి ఐలమ్మనని ఆమె సేవలను కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకుపోతుందన్నారు. సత్తుపల్లి పట్టణ రజక సంఘం అధ్యక్షుడు విరివాడ నాగభూషణం అధ్యక్షతన వేంసూరు రోడ్డులో ధోబి ఘాట్ లో ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించి, మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ తోట సుజలారాణి, కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, ఎండి కమల్ పాషా, సారథి రెడ్డి, పింగళి సామెయేల్ సిపిఐ, సీపీఎం నాయకులు ఆదినారాయణ, పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలను పరిశీలించిన ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల బృందం





**అక్షర విజేత / కొల్లాపూర్ :** కొల్లాపూర్ పట్టణ సమీపంలోని జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాలు కేటాయించిన ప్రదేశాన్ని పరిశీలించిన ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ ల బృందం కొల్లాపూర్ పట్టణ చౌటబెట్ల శివారు లో జర్నలిస్టులకు కేటాయించిన ఇండ్ల స్థలాన్ని ఈరోజు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల బృందం సందర్శించడం జరిగింది గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలు చౌటబెట్ల శివారులో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని కేటాయించిన నేపథ్యంలో నేడు నేషనల్ హైవే పనులు చురుకుగా కొనసాగుతున్న సందర్భంగా అదే సమీపంలో ఉన్న ఇళ్ల స్థలాన్ని జర్నలిస్ట్ ల బృందం పరిశీలించారు ఈ సందర్భంగా సందర్శించిన ప్రతినిధి బృందం మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మెలుగుతున్న జర్నలిస్టులకు వారి సంక్షేమ వసతికి అనుగుణంగా ప్రభుత్వాలు ఆలోచించి సర్వే %చీశీ% 72/3 ఒక ఎకరా 20 గుంటల స్థలాని కేటాయించిన నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ వారికి గూడు నీడ ఏర్పాటు చేయడం అభినందనీయమని..వీలైనంత త్వరగా ప్రస్తుత ఈ స్థలాన్ని ప్రస్తుత ఎక్సైజ్ మరియు టూరిజం.సంస్కృతిక.పురావస్తు శాఖ మాత్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు గారు మరియు సంబంధిత అధికారులు జర్నలిస్టులకు త్వరగా పట్టాలు అందజేయాలనీ కోరారు ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సాక్షి టీవీ మాలే రాజేందర్ గౌడ్.ప్రధాన కార్యదర్శి టీవి9 సురేష్. కోశాధికారి ఐ న్యూస్ నరసింహా.ఎన్టీవీ వినోద్. వి6 పుల్లయ్య. మహా న్యూస్ రామ్ రెడ్డి. ఈటీవీ భారత్ గోవిందు. టీ న్యూస్ కేశవులు.99టీవీ రాజేష్ గౌడ్. హెచ్ఎంటీవీ వెంకటేష్. టెన్ టీవీ చాంద్ పాషా.ప్రైమ్ న్యూస్ సతీష్.6టీవీ ప్రదీప్.అమ్మ న్యూస్ వెంకటేష్, క్యూ న్యూస్ కిరణ్ పాల్గొన్నారు.

# ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలి: ట్రాఫిక్ ఎస్ఐ



**అక్షర విజేత గద్వాల్ టౌన్:** ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు హెచ్చరించారు.మంగళవారం గద్వాల్ పట్టణంలోని సర్కిల్ కార్యాలయ పరిధిలో వాహనాలకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్సులు లేనివారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనాలకు సంబంధించిన రికార్డులన్నీ కలిగి ఉండాలన్నారు .ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవన్నారు.లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దని, చట్టరీత్యా నేరమని ఆయన అన్నారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు.సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ , మద్యం సేవించి వాహనాలు నడప రాదని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖ వారికి సహకరించాలని కోరారు. వాహనాల నెంబర్లు కనిపించకుండా ఉండేందుకు రకరకాల పద్ధతులు కొనసాగిస్తుండటంతో పాటు, వాహనాల నెంబర్లను టాంపరింగ్ చేయడం,ట్రిపుల్ రైడింగ్, పెద్ద పెద్ద శబ్దాలు వచ్చేల వాహనాలకు అదనపు సైలెన్స్ ర్లను బిగించి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వాహనాలపై ప్రధాన దృష్టి కేంద్రీకరించి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ సిబ్బంది రమేష్,యూగేందర్, తిమ్మప్ప, శివకుమార్ పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మకు పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే తనయుడు



**అక్షర విజేత గద్వాల టౌన్:**జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మెహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించడం జరిగినది తెలంగాణ మహిళల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ విజయ్ వైస్ చైర్మన్ బాబర్,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,కౌన్సిలర్స్ మురళి నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు షుకర్ సుధాకర్,సుదర్శన్ , వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు,పార్టీ నాయకులు గోవిందు నవీన్ రెడ్డి, రిజ్వాన్,మహబూబ్ భగీరథ వంశీ,కురుమన్న ,ధర్మ నాయుడు, నరేందర్ రెడ్డి,మోబిన్, ఓం ప్రకాష్, నర్సింహులు రహెమన్, పవన్ యూదవ్,శంకర్ వీరేష్,గాంధీ, శ్రీనివాస్ యాదవ్,కొత్త గణేష్,గోపాల్ నాగశంకర్ రాముడు బాలాజీ,రాజు,ప్రదీప్ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత సాకలి ఐలమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే జారే

## సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి



**అక్షర విజేత గండుగులపల్లి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సాకలి ఐలమ్మ. వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ,వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895, సెప్టెంబరు 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించింది. వీరిది వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తే వారికి జీవనాధారం. పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది. వీరికి ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె. 1940-44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది ఐలమ్మ.అగ్రకులాల స్త్రీలు దొరసానులు తమను కూడా దొరా అని ఉత్పత్తికులాల (బీసీ కులాల) చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు. దొరా అని పిలువకపోతే ఉన్నతకులాలతో పాటు వారి అనుంగు ఉంపుడుకత్తెలలో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలలో బయటకు వచ్చేది. వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకుపడేవి తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి ఆఘాయిత్యం చేయించేవారు. ఈ భూమినాది పండించిన పంటనాది తీసుకెళ్లడానికి దొరెవ్వడు. నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ.ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985 న అనారోగ్యంతో మరణించింది. పాలకుర్తిలో ఐలమ్మ స్మారక స్థూపం, స్మారక భవనాన్ని సిపిఎం పార్టీ వారు ప్రజల విరాళాలతో నిర్మాణం చేశారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో 2015 సెప్టెంబరు 10న పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందకారత్ ఆవిష్కరించారు.తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించి 2022 సెప్టెంబరు 22న ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన అన్నారు.

# పాలమూరు రంగారెడ్డి బాధితులను పరామర్శించడానికి వెళ్తే జైలుకు పంపిన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం



**అక్షర విజేత చిన్నంబావి:** కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతు కుడికిళ్ల గ్రామానికి చెందిన తలారి బాలస్వామి చనిపోతే కుటుంబానికి న్యాయం చేయాలని పాలమూరు రంగారెడ్డి క్యాంప్ ఆఫీస్ దగ్గర ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నా చేస్తున్న క్రమంలో కంపెనీ యాజమాన్యం, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రహెూద్బలంతో అప్పటి ఎస్సై బాల వెంకటరమణ కాంగ్రెస్ కార్యకర్తలు అయిన మా అందరి పైన దురుసుగా ప్రవర్తిస్తూ లాఠీ చేస్తూ తప్పుడు కేసులు బనాయించడం జరిగింది. అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి పోద్బలంతో కొల్లాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మరియు మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తలను టార్గెట్ చేస్తూ కొల్లాపూర్ ఎస్సై బాల వెంకటరమణ అక్రమ కేసులు బనాయించి కోర్టుకు పంపించి జైలుకు పంపించడం జరిగింది. మేము పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతు కు అండగా ఉండడానికి వెళితే ఈ అక్రమ కేసులలో మా నలుగురి పై కేసు బనాయించి జైలుకు పంపించడం జరిగింది. ఈ అక్రమ కేసుల్లో బి.చంద్రశేఖర్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్, శివుడు ఈరోజు కొల్లాపూర్ కోర్టులో ఐదవ సారి హాజరు కావడం జరిగింది.

# ఆరవ తరగతి ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి జిల్లా కలెక్టర్



**అక్షర విజేత గద్వాల టౌన్:**జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సెప్టెంబర్10 మంగళవారం నాడు ప్రకటనలో తెలిపారు 2025-26 విద్యా సంవత్సరానికి గాను జవహర్ నవోదయ విద్యాలయం,వట్టెం గ్రామం బిజినేపల్లి మండలం నాగర్ కర్నూల్ జిల్లా నందు ఆరవ తరగతి ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మంగళవారం ప్రకటనలో తెలిపారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన విద్యార్థుల కోసం నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు నవోదయ పరీక్ష 18-01-2025 నాడు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపిక పరీక్ష కు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ కొరకు మండల విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకొని విద్యార్థులు యొక్క తల్లిదండ్రుల కు సమాచారం అందించేందుకు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు అధిక సంఖ్యలోదరఖాస్తు చేసుకోవాలని కోరారు.